పది, 12లలో సత్తా చాటిన గోల్కొండ ఆర్మీ స్కూల్

సిటీబ్యూరో, మే 25(నమస్తే తెలంగాణ): గోల్కొండ ఆర్మీ పబ్లిక్ స్కూల్ సీబీఎస్ఈ గ్రేడ్ 10, 12లలో సత్తా చాటింది. వంద శాతం ఉత్తీర్ణత సాధించి విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ అనిత కరుణాకరణ్ శనివారం పేర్కొన్నారు. గ్రేడ్ 12లో 97 శాతం మార్కులతో స్కూల్ టాపర్‌గా నిష్ఠ మిశ్ర, కాగా, ప్రణవ్ సింగ్ సెకెండ్ టాపర్‌గా నిలిచినట్టు తెలిపారు. అనంతరం, హ్యూమానిటీస్‌లో దేవ్ మిశ్రా 96.8 శాతంతో, అద్వైత్ బాలచందర్ సైన్స్‌లో 95.8 శాతం, కామర్స్‌లో 95.6 శాతంతో వైష్ణవి ఆర్వీలు టాపర్లుగా నిలిచారని ప్రశంసించారు. తమ విద్యార్థులు అంకిత భావంతోనే తమ స్కూల్ 100% ఉత్తీర్ణత సాధించిందన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తులు

ముషీరాబాద్, మే 26: ముషీరాబాద్ ఐటీఐ కళాశాలలో వివిధ కోర్సులలో ప్రవేశాల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం. హనుమ నాయక్ కోరారు. 2024-25వ సంవత్సరానికి గాను వివిధ కోర్సులలో చేరే వారు వచ్చే నెల 10వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, టర్నర్, మిషినిస్ట్, ఆర్ అండ్ ఏసీ, డీజిల్ మెకానిక్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ప్యాషన్ డిజైన్ అండ్ టెక్నాలజీ, సోలార్ టెక్నీషియన్ కోర్సులలో చేరడానికి ఆసక్తి ఉన్న, పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు www.telangana.gov.in ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఐఐసీటీని సందర్శించిన గ్రేటర్ కమిషనర్ ఆర్.రాస్

సిటీబ్యూరో, మే 25(నమస్తే తెలంగాణ): సుస్థిర, పర్యావరణహితమైన పద్ధతుల్లో వ్యర్థాల నిర్వహణ, ఇంధన వనరుల ఉత్పత్తియే లక్ష్యంగా గ్రేటర్ హైదరాబాద్ ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారాన్ని ఆవిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ అన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో పర్యటించిన సందర్భంగా రీసెర్చ్‌లో అమలు చేస్తున్న వ్యర్థాల నిర్వహణ, ఇంధన వనరుల ఉత్పత్తి వంటి వినూత్న ఆవిష్కరణలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఐఐసీటీ సైంటిస్టులతో కలిసి ప్రత్యేక సమావేశమై గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఎదురైతున్న సమస్యలకు పరిష్కారాలను కనుగొనే క్రమంలో టెక్నాలజీ పాత్రపై చర్చించారు. గతంలో ఐఐసీటీ డెవలప్ చేసిన బయో ప్లాంట్లతో వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తుండగా.., అదే తరహాలో గేటెడ్ కమ్యూనిటీలో ఉత్పత్తి అయిన చెత్త నుంచి బయో గ్యాస్ ప్లాంట్‌తో జీహెచ్ఎంసీ పరిధిలో టెక్నాలజీ వినియోగంలోకి వచ్చింది. ఈ క్రమంలో సీవరేజీ, కంపోస్ట్ ఎరువుల తయారీ, లేక్ రెమిడియేషన్, ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లపై అధ్యయనం చేసే క్రమంలో జీహెచ్ఎంసీని సందర్శించి ఐఐసీటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కమిషనర్ చర్చించగా, చీఫ్ సైంటిస్ట్ డా.శైలజ ఉన్నారు.

టీ వర్క్స్‌లో ఎలక్ట్రిక్ వెహికిల్స్‌పై వర్క్‌షాప్

సిటీబ్యూరో, మే 25(నమస్తే తెలంగాణ): విద్యుత్ వాహనాల రూపకల్పన, ఇంజనీరింగ్ పరిజ్ఞానంపై టీ వర్క్స్‌లో ప్రత్యేకంగా రెండు వారాల పాటు వర్క్‌షాపును నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. దేశంలోనే అతి పెద్ద హార్డ్ వేర్ ఉత్పత్తుల నమూనాల తయారీ కేంద్రమైన టీ వర్క్స్‌లో కొత్త ఆవిష్కరణలు చేయాలన్న ఆసక్తి ఉన్న వారిని ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో టీ వర్క్స్‌లో ఔత్సాహికులకు నిపుణులతో శిక్షణ కార్యక్రమాన్ని ఇస్తున్నామని తెలిపారు. విద్యుత్ వాహనాల తయారీకి సంబంధించిన పరిజ్ఞానం తెలుసుకోవాలనే వారు టీ వర్క్స్‌ను లేదా ఈ కింది లింకులో (https://growezy.club/tworks/events/fhIIVrY)లో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు. జూన్ 10 నుంచి 22 వరకు ప్రతి రోజు ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

అంతమవుతున్న అటవీ ప్రాంతం

ఆందోళన చేస్తున్న పర్యావరణ వేత్తలు

చిలుకూరు మృగవనిలో ప్రమాదకరంగా హై టెన్షన్ లైన్లు

జీవరాసుల మనుగడపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్‌కు ఫిర్యాదులు

సిటీబ్యూరో, మే 25(నమస్తే తెలంగాణ): నగర శివారులోని చిలుకూరు మృగవని జాతీయ ఉద్యానవనం పచ్చని అందాలకు, జంతు, జీవ జాతులకు నిలయంగా ఉంది. అభివృద్ధి, అవసరాల పేరుతో అటవీ ప్రాంతంలోని భూములను వినియోగించడం వల్ల అటవీ ప్రాంతంలో పర్యావరణ సమతుల్యత దెబ్బ తింటోందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు అటవీ ప్రాంతంలోంచే హైటెన్షన్ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయడం వల్ల మృగవని పార్కులో జంతు, పక్షు జాతులకు ప్రమాదకరమైన పరిస్థితులు నెలకొని ఉన్నాయని వారు వాపోతున్నారు. ప్రధానంగా అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన అదనపు హైటెన్షన్ ఎలక్ట్రికల్ లైన్లతో ఆ ప్రాంతంలో నివసించే ప్రాణులపై తీవ్ర ప్రభావం చూపుతోందని, దీనిపై పర్యావరణ వేత్తలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయడంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్‌లోనూ విచారణ జరిగింది. ఈ సందర్భంగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ పలు అంశాలపై అటవీ శాఖను ప్రశ్నించింది. అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల ఆవాసాలు చిన్నాభిన్నం కావడం పక్షుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడటం, టవర్ల కోసం 1851 చెట్లను నరికివేయడం వంటి వాటిపై పర్యావరణ వేత్తలైన దొంతి నరసింహారెడ్డి, మహేష్ మామిండ్లలు కలిసి పిటిషన్‌ను దాఖలు చేశారు.

టవర్ల డిజైన్లు ఎందుకు మార్చారు?

మృగవని అటవీ ప్రాంతం మీదుగా తెలంగాణ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ నిర్మించిన ఐదు విద్యుత్ టవర్ల డిజైన్లు ఎందుకు మార్చారని నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ ప్రశ్నించింది. ప్రతిపాదిత ప్రాజెక్టులో క్వాడ్ పోల్స్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పి, ఆ తర్వాత మోనో పోల్స్‌ను ఏర్పాటు ఎందుకు చేయాల్సి వచ్చిందని ఎన్‌జీటీ నిలదీసింది. ఇలా అటవీ ప్రాంతంలో నిర్మించే పోల్స్ నిర్మాణంలో మార్పు చేయడం వల్ల ఎవరికి లాభం చేకూరిందని ఎన్‌జీటీ అడిగింది. ఈ కేసులో విచారణలో అటవీ శాఖ, తెలంగాణ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్లు ఇచ్చిన వివరణతో ఎన్‌జీటీ సంతృప్తి చెందలేదు.

తాజా సర్వేలో తగ్గిన విస్తీర్ణం..

మొయినాబాద్ మండల పరిధిలో ఉన్న చిలుకూరు మృగవని అటవీ ప్రాంతాన్ని తొలిసారిగా 1998లో నోటిపై చేసి జాతీయ ఉద్యానవనంగా ప్రకటించారు. ఆ సమయంలో మృగవని అటవీ ప్రాంతం మొత్తం 360 హెక్టార్లుగా ఉంది. ఆ తర్వాత కాలానుగుణంగా జరిగిన అభివృద్ధిలో ఈ అటవీ ప్రాంతానికి చెందిన స్థలం తగ్గిపోయింది. సుమారు 80 హెక్టార్ల వరకు తగ్గి మొత్తం విస్తీర్ణం 280.90 హెక్టార్లుగా ఉందని అటవీ శాఖ నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్‌కు సమర్పించిన నివేదికలో పేర్కొంది. 2011లో నిర్వహించిన డిఫరెన్షియల్ జీపీఎస్ సర్వేలో పార్కు విస్తీర్ణం 287.48 హెక్టార్లుగా నిర్ధారించినట్లు అటవీ శాఖ వెల్లడించింది. కాగా మృగవని అటవీ ప్రాంతం విస్తీర్ణం తగ్గిపోవడం పట్ల పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ ఉద్యానవనం అయిన పార్కులో అటవీ ప్రాంతం విస్తీర్ణం ఎక్కువ మొత్తం తగ్గిపోవడం ఆందోళనకరమని, దాన్ని సంరక్షించాల్సిన అవసరం ఉందని పర్యావరణ వేత్తలు కోరుతున్నారు. ఈ అంశంపై జాతీయ వన్యప్రాణి బోర్డు స్వతంత్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని పార్కు రక్షణ కోసం పోరాడుతున్న మాజీ సైనికుడు సందీప్ ఖురానా అభిప్రాయపడ్డారు. 2011 నుంచి 2023 మధ్య 6.7 హెక్టార్ల వ్యత్యాసాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశ్నించారు.

కోర్టుకు వస్తేనే మేల్కొంటారా?

అక్రమ నిర్మాణాల కేసులో జీహెచ్ఎంసీని ప్రశ్నించిన హైకోర్టు

హైదరాబాద్, మే 25(నమస్తే తెలంగాణ): అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ప్రజలు కోర్టుకు వస్తే గానీ అధికారుల్లో కదలిక రాదా? అని హైకోర్టు ప్రశ్నించింది. అక్రమ నిర్మాణాలపై సకాలంలో చర్యలు తీసుకోకపోతే వాటిని అధికారులు ప్రోత్సహిస్తున్నట్లుగా భావించాల్సివస్తుందని అభిప్రాయపడింది. రంగారెడ్డి జిల్లా శేరి లింగంపల్లి మండలం కొండాపూర్ లోని రాజరాజేశ్వర నగర్‌లో విజేత సూపర్ స్టోర్ ఉన్న అక్రమ నిర్మాణాన్ని చట్ట ప్రకారం తొలగించాల్సిందేనని అధికారులను ఆదేశించిం ది. కొండాపూర్‌లో సర్వే నం.78 నుంచి 93 లో 0.36 గుంటల స్థలంలో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసినా జీహెచ్ఎంసీ అధికారులు స్పందించడం లేదంటూ అదే ప్రాంతానికి చెందిన చింతల కుమార్ యాదవ్ దాఖ లు చేసిన పిటిషన్‌పై జస్టిస్ టి.వినోద్ కుమా ర్ విచారణ జరిపారు. పిటిషనర్ తరపు సీనియర్ అడ్వొకేట్ బి.మయూర్ రెడ్డి, న్యాయవాది అరవింద్ వాదించారు. సర్వే నం.82 లోని 327 చదరపు గజాల ప్లాట్ పిటిషనర్‌కు కుటుంబపరంగా వచ్చిన భాగమని, ఆ స్థలంపై ఎలాంటి హక్కులు లేకుండా, అనుమతులు లేకుండా జి.వెంగళరావు, జి.నీల మ్మ, విజేత సూపర్ స్టోర్లు అక్రమ నిర్మాణాలు చేపట్టారన్నారని చెప్పారు. దీనిపై ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి స్పందన లేదన్నారు.

ఆధారాలు లేకుండా ధిక్కార కేసు చట్ట వ్యతిరేకం

హైకోర్టు

హైదరాబాద్, మే 25(నమస్తే తెలంగాణ): ఆధారాలు లేకుండా కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసిన పిటిషనర్‌కు హైకోర్టు రూ.25 వేల జరిమానా విధించింది. ఇలాంటి పిటిషన్ వేసి ప్రతివాదులను బెదిరించే ప్రయత్నం చేయడమేనని కోర్టు అభిప్రాయపడింది. కేసు వివరాల్లోకి వెళితే., ట్రూప్ బజార్‌లోని ఓ భూమిని 2001లో నివేదిత మాన్వికర్ నుంచి వ్యాపారవేత్త మహ్మద్ నయీమ్ అద్దెకు తీసుకున్నారు. ఆ తర్వాత ఫోర్జరీ డాక్యుమెంట్లలో భూమి యాజమాన్య హక్కులు పొందే ప్రయత్నంలో భాగంగా సివిల్ కోర్టులో పిటిషన్ వేశారు. కింది కోర్టు పిటిషన్‌ను 2017లో కొట్టివేయడంతో హైకోర్టును ఆశ్రయించాక, తుది తీర్పు వెలువడే వరకు భూమిని ఎవరికీ విక్రయించరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, నివేదిత ఆస్తిని విక్రయించే ప్రయత్నం చేస్తున్నారంటూ నయీమ్ ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ విచారణ చేపట్టారు. విక్రయానికి సంబంధించి నయీమ్ ఎలాంటి ఆధారాలు సమర్పించక పోవడంతో పిటిషన్‌ను డిస్మిస్ చేశారు. అలాగే విలువైన కోర్టు సమయాన్ని వృథా చేసినందుకు నయీమ్‌కు రూ.25 వేలు జరిమానా విధించారు. ఈ మొత్తాన్ని రెండు వారాల్లో రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీకి జమ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు.

శనివారం సంధ్యా సమయం... ఒక ఊటీ, ఓ కొడైకెనాల్‌లను తలపిస్తున్న శ్వేత సౌధం పరిసరాలు.
సాయంత్రం మేఘావృతం కావడంతో తెలంగాణ రాష్ట్ర సచివాలయం, సాగర తీరం వీక్షకులను కట్టిపడేసింది.

హెచ్ఎండీఏకు తెలంగాణ అమరుల స్మారకం అప్పగింత

సిటీబ్యూరో, మే 25(నమస్తే తెలంగాణ): తెలంగాణ కోసం జరిగిన పోరాటం లో ప్రాణాలను అర్పించిన అమరవీరుల జ్ఞాపకార్థం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎం తో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన స్మారక కేం ద్రాన్ని ప్రభుత్వం హెచ్ఎండీఏ అప్పగించాలని నిర్ణయించింది. ఈ మేరకు రోడ్లు, భవనాల శాఖ హెచ్ఎండీఏకు ప్రత్యేకంగా లేఖ రాసింది. హుస్సేన్‌సాగర్ సమీపంలో రాష్ట్ర సచివాలయం ఎదురుగా జలదృశ్యం ఉన్న స్థలంలో సుమారు రూ.177 కోట్లతో తెలంగాణ అమరవీరుల స్మారకం కేంద్రాన్ని అత్యాధునిక నిర్మాణ శైలిలో నిర్మించింది. నిర్మాణ పనులన్నీ కేసీఆర్ ప్రభుత్వం హ యాంలోనే పూర్తయి ప్రారంభోత్సవం చేసుకున్న అమరవీరుల స్మారకం కేంద్రాన్ని హెచ్ఎండీఏకు అప్పగించడం ద్వారా పర్యాటకులకు మరింత అందుబాటులో ఉండే లా చేయనున్నారు. సంయుక్తంగా ప్రాజెక్టు నిర్మాణాన్ని, పెండింగ్‌లో ఉన్న పనులను, నిర్వహణ అంశాలపై ఇంజనీరింగ్ అధికారుల బృందం పరిశీలించిన తర్వాత అప్పగింతలకు సంబంధించిన తుది నిర్ణయం జరుగుతుందని హెచ్ఎండీఏ అధికారి ఒక రు తెలిపారు. ఇప్పటికే హుస్సేన్‌సాగర్ చు ట్టూ అన్ని రకాల పర్యాటక కేంద్రాలు, పార్కుల నిర్వహణను హెచ్ఎండీఏ పరిధిలో ని బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు అథారిటీ చూస్తోం ది. లుంబినీ పార్కును ఆనుకొనే అమరవీరుల స్మారకం కేంద్రం ఉండటంతో నిర్వహణతో పాటు పర్యాటక కేంద్రంగా నిత్యం వేలాది మందికి అందుబాటులోకి ఉంచేందుకు హెచ్ఎండీఏ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

31న మెగా జాబ్ మేళా

గుజరాతి స్కూల్‌లో ప్లేస్‌మెంట్ డ్రైవ్

రెండు వేలకు పైగా ఉద్యోగాల భర్తీ

హాజరుకానున్న 20కి పైగా కంపెనీలు

టెన్త్, ఆపై అర్హత ఉన్న వారికి ఉద్యోగావకాశం

కంటోన్మెంట్, మే 25: సికింద్రాబాద్ బోయిగూడలోని గుజరాతి ఉన్నత పాఠశాల ఆవరణలో నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పించేందుకు గాను ఈ నెల 31వ తేదీన మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ సంయుక్త కార్యదర్శులు గద్దె భాస్కర్, సందీప్ హరిలు శనివారం పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్‌ల్యాండ్, రాంకీ ఫౌండేషన్, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా ప్లేస్ మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. ఈ డ్రైవ్‌లో పదుల సంఖ్యలో పలు రకాల సంస్థలు పాల్గొంటాయన్నారు. రెండు వేలకు పైగా పోస్టుల భర్తీకి నిర్వహిస్తున్న ఈ డ్రైవ్‌లో పదో తరగతి, ఇంటర్మీడియట్, యూజీ, గ్రాడ్యుయేట్, పీజీస్, బీఈ, బీటెక్ విద్యార్హత కలిగిన వారు అర్హులన్నారు. ఈ డ్రైవ్‌లో నూతనంగా ఉద్యోగం పొందే వారు నైపుణ్యం కలిగిన వారు కూడా హాజరు కావొచ్చన్నారు.

20కిపైగా కంపెనీలు.. రెండువేలకు పైగా ఉద్యోగాలు

గుజరాతి హైస్కూల్‌లో నిర్వహించే ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 20కి పైగా కంపెనీలు, 2వేలకు పైగా ఉద్యోగాల భర్తీకి మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నారు. వచ్చే శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ డ్రైవ్ కొనసాగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ లింక్ https://forms.gle/ ZC83VxC9uNc9AqBT9లో తమ పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు.

గ్రూప్-1 పరీక్షను వాయిదా వేయాలి

బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్

ఉస్మానియా యూనివర్సిటీ, మే 25: రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్షను వాయిదా వేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులకు శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం, ఆయన మాట్లాడుతూ, ఈ నెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున వచ్చే నెల 9న గ్రూప్ వన్ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సమయం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో పట్టభద్రులకు ఓటు హక్కును వినియోగించుకునే స్వేచ్ఛను కల్పించాలని, గ్రూప్-1 పరీక్షను వాయిదా వేయాలని కోరారు. పరీక్ష నేపథ్యంలో అభ్యర్థులు ఎమ్మెల్సీ ఎన్నికకు దూరమయ్యే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి టీఎస్‌పీఎస్సీ కొమ్ము కాస్తోందని ఆరోపించారు. తాము ఇచ్చిన వినతిపత్రాలను బుట్టదాఖలు చేసి, విద్యార్థి, నిరుద్యోగులను ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరం చేసే కుటిల యత్నాలు చేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు బొల్లు నాగరాజు యాదవ్, నాగేందర్ రావు, అవినాశ్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రంతో ఎన్నికల సంఘం కార్యాలయం ఎదుట బీఆర్ఎస్వీ నాయకులు

నగర అభిమానులతో ప్రత్యేక అనుబంధం

స్టార్ సింగర్ అర్మాన్ మాలిక్

సమావేశంలో ప్రముఖ బాలీవుడ్ స్టార్ సింగర్ అర్మాన్ మాలిక్

శేరిలింగంపల్లి, మే 25: ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఉన్నప్పటికీ హైదరాబాద్ అభిమానులకు ప్రత్యేకత ఉందని ప్రముఖ పాటల బాలీవుడ్ స్టార్ సింగర్ అర్మాన్ మాలిక్ అన్నారు. శనివారం గచ్చిబౌలి బౌల్డర్ హిల్స్ ''అర్మాన్ లైవ్ మ్యూజిక్ షో'' కార్యక్రమాన్ని పురస్కరించుకొని నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని షెరటాన్ హోటల్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగులో తాను పాడిన 'బుట్ట బొమ్మా.. బుట్ట బొమ్మా' పాట తన కెరీర్‌లో మరిచిపోలేని అనుభూతిని ఇచ్చిందని, ఎక్కడ లేని గుర్తింపును తెచ్చిపెట్టిందన్నారు. 'అలా.. వైకుంఠపురం' సినిమా మరచిపోలేని సంతృప్తిని మిగిల్చిందన్నారు. తెలుగు, హిందీ, ఇంగ్లిష్, కన్నడలతో పాటు వివిధ భాషల్లో తాను చాలా పాటలు పాడినట్టు పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. తన తల్లి తెలుగమ్మాయి కావడంతో తెలుగు భాషతో విడదీయరాని బంధం కలిగి ఉన్నట్లు తెలిపారు. కరోనా తర్వాత హైదరాబాద్ నగరంలో నిర్వహించిన తన తొలి మ్యూజిక్ కన్సర్ట్ జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేనిదని, హైదరాబాద్ సంగీత ప్రియులు, యువత తనను ఎంతో ఆదరించారన్నారు. అందుకే, హైదరాబాద్ తన కలిసివచ్చిన అదృష్ట నగరమన్నారు. 'బుట్ట బొమ్మా.. బుట్ట బొమ్మా' అంటూ పాట పాడి అందర్నీ అలరించారు.

వెస్ట్ హైదరాబాద్ ఎక్స్ పోను ప్రారంభిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

టైమ్స్ ఇండియా వెస్ట్ ఎక్స్‌పో షురూ..

శేరి లింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని నరేన్ గార్డెన్స్‌లో టైమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రెండు రోజుల టైమ్స్ వెస్ట్ హైదరాబాద్ ఎక్స్‌పో శనివారం ప్రారంభమైంది. నీటి పారుదల, విద్య ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి టైమ్స్ ఆఫ్ ఇండియా ఉమ్మడి రాష్ట్రాల రెస్పాన్స్ హెడ్ కమల్ కృష్ణస్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయా నిర్మాణ రంగ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

– మియాపూర్, మే 25

8న జాతీయ లోక్ అదాలత్

నాంపల్లి కోర్టులు, మే 25(నమస్తే తెలంగాణ): వచ్చే నెల 8న జరగబోవు జాతీయ లోక్ అదాలత్‌లో అధిక కేసుల పరిష్కారానికి పోలీసు అధికారులు ప్రత్యేక పాత్రను పోషించాలని నాంపల్లి కోర్టులోని 2వ మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు జడ్జీ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. నాంపల్లి కోర్టులోని ప్రధాన సమావేశ మందిరంలో హైదరాబాద్ రేంజ్ డీసీపీలతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి చైర్మన్‌గా మాట్లాడుతూ రాజీ చేసుకునేందుకు కక్షిదారులను ప్రోత్సహించాలన్నారు. ఇరువర్గాలకు చెందిన కక్షిదారులకు లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించాలన్నారు. నాంపల్లి కోర్టుల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మనోరంజన్, సికింద్రాబాదు, నాంపల్లిలోని అన్ని కోర్టులకు చెందిన పోలీసు స్టేషన్ల వారీగా రాజీ చేసుకునేందుకు వీలున్న కేసులను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. చెక్ బౌన్స్, వివాహ సంబంధ, ఎక్సైజ్, రోడ్డు ప్రమాదాలు, రాజీకి వీలున్న సెక్షన్ల కింద నమోదైన కేసులపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సమయం, డబ్బు ఆదా అవుతుందని, కోర్టుల చుట్టూ తిరుగుతూ కష్టాలకు లోనుకాకుండా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు.

కూరగాయలు, పండ్ల ప్రాసెసింగ్ క్లస్టర్‌కు కలెక్టర్ పరిశీలన

మండలం పూడూర్ గ్రామంలో నిర్మిస్తున్న కూరగాయలు, పండ్ల ప్రాసెసింగ్ క్లస్టర్ ఏర్పాటు పనులను పరిశీస్తున్న కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ పరిధి పూడూర్ గ్రామంలో ఆదర్శ రైతు సేవా సహకార సంఘంలో సంప్రదాయ పరిశ్రమల పునరుత్పత్తి పథకంలో ఏర్పాటు చేస్తున్న కూరగాయలు, పండ్ల ప్రాసెసింగ్ క్లస్టర్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ గౌతమ్ శనివారం సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి నీరజ గాంధీ, సూక్ష్మ, చిన్న మధ్య తరహా మంత్రిత్వ శాఖ అధికారి సూర్యప్రకాష్ గౌడ్, సహకార సంఘం చైర్మన్ సుధాకర్‌రెడ్డి, డైరెక్టర్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

- మేడ్చల్ రూరల్, మే 25:

సమ్మిట్‌లో పాల్గొన్న వక్తలు

ఉన్నత శిఖరాలు చేరాలంటే నైపుణ్యాలను సాధించాలి

క్రియేటివ్ కేరీర్స్ ఎడ్యుకేషన్ సమ్మిట్‌లో వక్తలు

బేగంపేట్ మే 25: ఉన్నత శిఖరాలు చేరాలంటే ఆసక్తి కలిగిన రంగంలో నైపుణ్యాలను సాధించాలని వక్తలు పేర్కొన్నారు. ఇందుకు అన్ని రకాల అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. జవహర్‌లాల్ అర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ టాస్క్ ఎంఎస్ఎంఈ తదితర సంస్థల ఆధ్వర్యంలో శనివారం బేగంపేట్‌లోని మనోహర హోటల్‌లో క్రియేటివ్ కేరీర్స్ ఎడ్యుకేషన్ సమ్మిట్ - 2024 నిర్వహించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరుగుతుందని ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన నిపుణులు, 600 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ, కళల పట్ల అభిరుచి, సృజన తగిన అవకాశాలకు మార్గం చూపుతుందన్నారు. తరచుగా నిర్వహించే ఇలాంటి సదస్సులు విద్యార్థులు, నైపుణ్యం పెంచే సంస్థలకు మధ్య వారధిగా ఉంటాయన్నారు. అన్ని విద్యా సంస్థలను ఒకే చోట చేర్చడం ద్వారా విద్యార్థులకు అవసరమైన సమగ్ర సమాచారం అందుబాటులోఉంటుందని తెలిపారు. ఈ సదస్సులో గేమింగ్, ఫిల్మ్ మేకింగ్, ఫ్యాషన్ మేకింగ్, యానిమేషన్, వీఎఫ్ఎక్స్, ఫొటోగ్రఫీ తదితర రంగాలకు సంబంధించిన సమాచారాన్ని అందుబాటులో ఉంచారు. విద్యార్థులకు ఆయా రంగాల ప్రతినిధులు అవసరమైన రంగాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరక్టర్ శృతి ఓజా, టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా ప్రభుత్వ ఫైన్ ఆర్ట్స్ కళాశాల ఫొటోగ్రఫీ విభాగాధిపతి ప్రొఫెసర్ కమల్ రాయ్‌తో పాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులు ప్రతిభ, రిషబ్ గుప్తా, సారథికృష్ణ, రమణ, భాస్కర్ రాజు, రాజశేఖర్, పీకే పోలిస, ప్రతిభ పాల్గొన్నారు.

జీవిత అనుభావాలను రచనలుగా మలచాలి

ప్రముఖ రచయిత పరవస్తు లోకేశ్వర్

తెలుగు యూనివర్సిటీ, మే 25: జీవిత అనుభవాల సారాన్ని రచయితలు రచనలుగా మలచాలని ప్రముఖ రచయిత పరవస్తు లోకేశ్వర్ సూచించారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రఖ్యాత కవి పండితుల సాహిత్య, జీవిత విశేషాల ఉపన్యాస పరంపరలో భాగంగా శనివారం సాయంత్రం ప్రముఖ నవలా రచయిత పరవస్తు లోకేశ్వర్ పాల్గొని

ప్రసంగించారు. 1951లో హైదరాబాద్ పాత న